క్లుప్తంగా

జగనన్నను రెండోసారి సీఎంగా చేసుకుందాం



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండని అడుగుతున్న దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి

పుట్టపర్తి: వైఎస్సార్‌సీపీకి ఓటేసి జగనన్నను రెండోసారి సీఎంగా చేసుకుందామని ఆ పార్టీ సీనియర్ నేత దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆయన బుక్కపట్నం మండలం దూపంపల్లి, లింగప్పగారిపల్లి, చంద్రాయునిపల్లిలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి శ్రీధర్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ రమణయ్య ,మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు చెన్నారెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



టీడీపీ వారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న దుద్దుకుంట కిషన్‌రెడ్డి

అమడగూరు: ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్‌రెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం ఆయన రెడ్డివారిపల్లి, శీతిరెడ్డిపల్లి, గంగిరెడ్డిపల్లి, చీకిరేవులపల్లి, నల్లగుట్లపల్లిలో ప్రచారం చేశారు. మండల కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, టౌన్ కన్వీనర్ సుధాకర్‌రాజు, సర్పంచ్ సురేంద్రరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీదేవి, నాయకులు అమరనాథరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఆదినారాయణ, వెంకటరమణ, వెంకటరెడ్డి, నవీన్‌రెడ్డి, సురేష్, శ్రీరాములు, ఈశ్వర్‌రెడ్డి, మురళీమోహన్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రెడ్డివారిపల్లికి చెందిన 10 కుటుంబాలు దుద్దుకుంట కిషన్‌రెడ్డి సమక్షంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి.

'హామీలను విస్మరించే అలవాటు టీడీపీదే'

ముదిగుబ్బ: ఇచ్చిన హామీలను విస్మరించే అలవాటు టీడీపీదేనని వైఎస్సార్‌సీపీ ముస్లిం నాయకులు అన్నారు. టీడీపీకి చెందిన ముస్లిం నేత మహబూబ్‌పీరా సీఎం వైఎస్ జగన్‌ను విమర్శిస్తూ ఓ దినపత్రికలో వచ్చిన వార్తను శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఖండించారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులకు లంచం ఇస్తే తప్ప దుల్హన్ పథకం సాయం అందేదికాదన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి పథకం డబ్బు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమవుతోందన్నారు. టీడీపీ హయాంలో ఇమామ్‌లు, మౌజాన్లకు ఇచ్చిన సొమ్మును ముస్లిం కమిటీ సభ్యుడు, టీడీపీ నేత మహబూబ్ పీరా స్వాహా చేశారని ఆరోపించారు. సమావేశంలో నాయకులు ఫక్రుద్దీన్, హైదర్‌వలి, సలీం బాషా, సికిందర్, అజార్, అహ్మద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

జగనన్న రెండోసారి సీఎం కావడం తథ్యం

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

నల్లమాడ: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని, పుట్టపర్తి ఎమ్మెల్యేగా మీ బిడ్డ శ్రీధర్‌రెడ్డిని రెండోసారి ఆశీర్వదించాలని కోరారు.

చంద్రబాబు కల్లబొల్లి మాటలు నమ్మొద్దు..

చంద్రబాబు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు. 2014 ఎన్నికలకు ముందు 600కు పైగా హామీలిచ్చి ప్రజలను మోసగించారన్నారు. మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి హయాంలో పుట్టపర్తి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. జగనన్న సహకారంతో తాము తెచ్చిన పనులకు తానెప్పుడో లేఖ రాశానని పల్లె చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే హిందూపురం కేంద్రంగా సత్యసాయి జిల్లా ఏర్పాటు చేస్తామన్న ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యలను ఖండించకపోవడం పల్లె చేతగానితనానికి నిదర్శనమన్నారు.

రూ.6 వేల కోట్లతో అభివృద్ధి..

సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహకారంతో పుట్టపర్తి నియోజకవర్గంలో రూ.6 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సత్యసాయి బాబా చిరకాల వాంఛ, జానకీరామయ్య ఆకాంక్షను నెరవేరుస్తూ పుట్టపర్తి కేంద్రంగా శ్రీ సత్యసాయి జిల్లా సాధించామన్నారు. 193 చెరువులను కృష్ణా జలాలతో నింపేందుకు రూ.864 కోట్లతో పరిపాలనా అనుమతులు సాధించామని తెలిపారు. జగనన్న సహకారంతో 3 హైవేలు తీసుకొచ్చామన్నారు. నియోజకవర్గంలో 25 వేల పక్కా గృహాలు నిర్మిస్తున్నట్లు వివరించారు. నాయకులు, కార్యకర్తలకు వైఎస్సార్ సీపీ నేత టీడీ క్రిష్ణసుమన్ రెడ్డి అల్పాహారం, విందుభోజనం ఏర్పాటు చేశారు. వైఎస్సార్ సీపీ ఎస్టీ విభాగ జోనల్ ఇన్‌చార్జ్ డుంగావత్ రమేష్‌నాయక్ వైఎస్సార్ కూడలి వద్ద క్రేన్ సాయంతో గజమాలతో ఎమ్మెల్యేను సన్మానించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, జెడ్పీటీసీ ఎస్.రామచంద్రారెడ్డి, ఎంపీపీ డుంగావత్ సునీతాబాయి, మండల కన్వీనర్ కే.సూర్యనారాయణ, వైఎస్సార్ సీపీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షుడు బీఆర్ కేశప్ప, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొరకల రమణ, సొసైటీ అధ్యక్షుడు ఏ.గంగిరెడ్డి, ఎంపీటీసీ శివారెడ్డి, మాజీ మండల కన్వీనర్ పి. రామాంజినేయులు, నాయకులు దుద్దుకుంట వెంకటరెడ్డి, కుళ్లాయినాయక్, అంజినాయక్, యూత్ విభాగం మండల అధ్యక్షులు కోనపల్లి నరసింహారెడ్డి, పోలే వెంకటరెడ్డి, మోదీనమ్మ, ఆర్‌పీ రెడ్డి, మట్టి జయరామిరెడ్డి, షంషీర్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వంకరకుంట గ్రామానికి చెందిన మేడాపురం చెన్నకేశవులు టీడీపీని వీడి ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరాడు. సర్పంచ్ కుళ్లాయప్ప పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటేస్తే మరింత సంక్షేమం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



కట్టకిందపల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

బత్తలపల్లి: ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలను అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ధర్మవరం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం కట్టకిందపల్లి, సూర్యచంద్రాపురం, రామాంజులపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. జగనన్న పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. ప్రభుత్వ సేవల కోసం మండల కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామ సచివాలయాల్లోనే అన్ని సేవలను అందిస్తున్నారని చెప్పారు.

గత అనుభవాలు మరచిపోవద్దు..

ఎలాగైనా అధికారంలోకి రావడానికి చంద్రబాబు మోసపూరిత హామీలతో మహాకూటమి పేరుతో మరోసారి ప్రజల ముందుకు వస్తున్నారని.. గత అనుభవాలను ప్రజలు మరిచిపోవద్దని ఎమ్మెల్యే సూచించారు. టీడీపీ కూటమిలో భాగంగా బీజేపీకి సీటు ఇచ్చారని ఆ పార్టీకి ఓటు వేస్తే సంక్షేమం, అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మకు రెండు ఓట్లును ఫ్యాను గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లో సర్పంచు చల్లా కరుణాకర్‌నాయుడు, వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, సహకార సంఘం అధ్యక్షులు చల్లా శ్రీరాములు, ఉప సర్పంచు నార్సింపల్లి రామాంజనేయులు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డితోపాటు స్థానిక నాయకులు రవీంద్రనాయుడు, మంజుల రమణ, నారాయణస్వామి, ఆదినాఅరయణ, లక్ష్మీనారాయణ, వెంకటపతి, సీతారాముడు, రాజశేఖర్, ఆంజనేయులు, సూరీ, జి.రవీంద్ర, అజయ్, సూర్యనారాయణ, రాము, రంగస్వామి, హరి, మనోహర్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

- కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్



కూలీలకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న మక్బూల్ అహ్మద్, నాయకులు

తలుపుల: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ప్రజలను కోరారు. మండలంలోని పెన్నబడివాండ్లపల్లి పంచాయతీలోని ఓబీఆర్ కొత్తపల్లి, పెన్నబడివాండ్లపల్లి, ఓబీఆర్‌తండా, గుడాలగొంది, ఓబులరెడ్డిపల్లి పంచాయతీలోని ఓబులరెడ్డిపల్లి, గెరికపల్లి, ఎస్సీకాలనీలలో అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ పూల శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషాతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. కొత్తపల్లి రైతు వేరుశనగ పొలంలో కూలీలతో మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో తీవ్ర కరువు పరిస్థితులు, తాగడానికి నీళ్లు సైతం దొరకని గడ్డుకాలం చూశామని, అలాంటి కాలం రాకుండా, సంక్షేమం తమ గడపకు చేరాలంటే జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిందేనని ఓటర్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా ఓబీఆర్ తండాలో అనారోగ్య రీత్యా కుడి కాలు తొలగించిన ఇస్లావత్ క్రిష్ణానాయక్‌కు ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ కారణాలు తెలుసుకొని వెంటనే రూ.20 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రెడ్డి, కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, ఎంపీపీ రఫినాయక్, అగ్రి బోర్డు చైర్మన్ చెన్నకృష్ణారెడ్డి, సర్పంచ్‌లు దివాన్ వలి, కొండారెడ్డి, షేక్షావలి, పెద్దినాయుడు, ఎస్‌జీఓ సంఘం నాయకుడు ఆత్మారెడ్డి, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, శ్రీరాములు, సూరిరెడ్డి, విశ్వనాథరెడ్డి, రామాంజులరెడ్డి, రోశిరెడ్డి పాల్గొన్నారు.

మేలు చేసిన మీ బిడ్డలను ఆశీర్వదించండి



ప్రచారం నిర్వహిస్తున్న దుద్దుకుంట అపర్ణారెడ్డి

పుట్టపర్తి రూరల్: మేలు చేసిన మీ బిడ్డలు సీఎం జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిలను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సతీమణి అపర్ణారెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపాన 19వ వార్డు క్వార్టర్స్, విల్లాస్ ఏరియాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అర్బన్ కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్ లక్ష్మీదేవి, పుడా చైర్మన్ లక్ష్మి నరసమ్మ, కౌన్సిలర్ సాయిగీత, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు అవుటాల రమణారెడ్డి, నెడ్‌క్యాప్ మాజీ డైరెక్టర్ మాధవరెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి సాయి లీలా రెడ్డి, జిల్లా కార్యదర్శి కవిత, నాయకులు ఈడిగ నాగార్జున, ఋషీకేశవరెడ్డి, గోపాల్‌రెడ్డి, హనుమంత్ రెడ్డి, లింగాల భాస్కర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, బాబుల్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీధర్‌రెడ్డిని గెలిపిద్దాం

కొత్తచెరువు: పుట్టపర్తి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. శుక్రవారం లింగారెడ్డిపల్లిలో ఎమ్మెల్యే బావమరిది రాఘవరెడ్డి ప్రచారం చేశారు. మండల కన్వీనర్ నారేపల్లి జగన్‌మోహన్‌రెడ్డి, మండల పరిశీలకుడు ఆవుటాల రమణారెడ్డి, ఎంపీటీసీ పాటిల్ సాంబశివారెడ్డి, సర్పంచ్ హరిత నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ రామసుబ్బారెడ్డి, నేతలు మటన్ శంకర్, నారేపల్లి సంజీవరెడ్డి, కొడపగానిపల్లి రఘునాథరెడ్డి, కందుల ఓబుళరెడ్డి, గోవిందరెడ్డి, ధనుంజయ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్: పైపల్లిలో శుక్రవారం ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి బావమరిది రాఘవరెడ్డి, ఎంపీపీ ఏవి రమణారెడ్డి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ మాధవప్ప, మండల కన్వీనర్ నరసారెడ్డి, పరిశీలకులు ఫొటో సాయి, కన్యాకుమారి, సురేష్, మారుతీరెడ్డి ముమ్మర ప్రచారం నిర్వహించారు.

అభివృద్ధి చేశాం.. అండగా నిలవండి

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి: సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారు. నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేశాం.. ఈ ఎన్నికల్లో అండగా నివాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని వెలుర్తి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో రోడ్‌షో నిర్వహించారు. అనంతరం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామిలను నెరవేర్చిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మాట ఇస్తే వెనకడుగు వేయకుండా అమలు చేస్తారన్నారు. గత ఎన్నికల్లో తనపై నమ్మకంతో గెలిపించారని.. ఈ ఎన్నికల్లో కూడా ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే జగనన్నతోనే సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. గ్ర ప్రస్తుతం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఎక్కడా అవినీతి జరగకుండా సంక్షేమ పథకాల సొమ్ము నేరుగా అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతున్నట్లు వెల్లడించారు. నాయకురాలు గంగుల భానుమతి, సానే రాజారెడ్డి, జెడ్పీటీసీ గోవిందరెడ్డి, ఎంపీపీ అంజలి, సొసైటీ అధ్యక్షుడు డోలా రామచంద్రారెడ్డి, మండల కన్వీనర్ నర్సిరెడ్డి, నరసింహారెడ్డి, సర్పంచ్ జీవితా కేశవరెడ్డి, చెన్నారెడ్డి, కొండారెడ్డి, రామకృష్ణారెడ్డి, ఆదినారాయణ, రెడ్డప్ప రెడ్డి, మధుసూదనరెడ్డి పాల్గొన్నారు.

గుండెపోటుతో పాల ఏకరి కార్పొరేషన్ డైరెక్టర్ మృతి



ఏకిల చలపతి (ఫైల్)

ధర్మవరం: రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ డైరెక్టర్ ఏకిల చలపతి(75) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. ఇంట్లో ఉన్న సమయంలో ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య భాగ్యమ్మ, ముగ్గురు కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న చలపతి ఇంటికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏకిల చలపతి అకాల మరణం చాలా దిగ్భ్రాంతికి గురి చేసిందని, వైఎస్సార్‌సీపీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కేతిరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి, వైఎస్సార్‌సీపీ పట్టణ సచివాలయ కన్వీనర్ మాసపల్లి సాయికుమార్, జెన్నే సూరి, మేడాపురం సూరి తదితరులు ఉన్నారు.

వలంటీర్ల రాజీనామా



తమ రాజీనామా పత్రాలతో వలంటీర్లు

పుట్టపర్తి రూరల్: మున్సిపాలిటీలోని 3,10,11 సచివాలయాలకు చెందిన వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను అధికారుల ద్వారా కమిషనర్‌కు అందజేశారు. వలంటీర్లతో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్పీకుంట: ఎన్.పీ.కుంట-1 సచివాలయం పరిధిలోని ముగ్గురు వలంటీర్లు శుక్రవారం తమ ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఈ మేరకు వలంటీర్లు మహేష్, సాదిక్, గౌతమి ఎంపీడీఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ సురేష్‌బాబుకు తమ రాజీనామా పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరవేయడంలో వలంటీర్ వ్యవస్థ అంకిత భావంతో పని చేసిందని, అటువంటి వ్యవస్థపై ప్రతిపక్షాలు రాజకీయ కుట్రలు చేయడం తగదన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తాము కష్టపడి పని చేసి మరోకసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని, కదిరి ఎమ్మెల్యే గా బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్‌ను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

పుట్టపర్తి రూరల్: మున్సిపాలిటీలోని 3,10,11 సచివాలయాలకు చెందిన వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను అధికారుల ద్వారా కమిషనర్‌కు అందజేశారు. వలంటీర్లతో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

తనకల్లు: ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని ఆ పార్టీ మండల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి అన్నారు. స్థానిక పీవీకే ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్ విజయం కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఏడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ దేశాయి వెంకటరెడ్డి, నాయకులు భక్తవత్సలరెడ్డి, సంజీవరెడ్డి, గణేష్‌రెడ్డి, బిఎస్ తబ్రేజ్, తబ్రేజ్, బషీర్, సలీం, భాస్కర్‌రెడ్డి, చాంద్‌బాషా, సమరసింహారెడ్డి, వినోద్‌కుమార్, బీఎస్ నిజాం, వాల్మీకీ సుధాకర్, మాధవరెడ్డి, శ్రీకంఠరె డ్డి, ప్రభాకర్‌రెడ్డి, జంగంరెడ్డి, చిదానందరెడ్డి, రాజారెడ్డి, శివరామిరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ప్రతిభ

తాడిమర్రి: ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) కళాశాల 88 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఇంటర్ ఫస్టియర్‌లో 27 మందికి(బైపీసీ)గాను 22 మంది విద్యార్థినులు పాసయ్యారు. చందమామ వైష్ణవి 375/440(కళాశాల టాపర్), ఎం .దేవిక 374, జే.పవిత్ర 361 మార్కులు సాధించారు. అలాగే ఇంటర్ సెకండియర్‌లో 25 మందికిగాను 22 మంది(88 శాతం) పాసయ్యారు. జే.చంద్రిక అనే విద్యార్థిని 962/1000 కళాశాల టాపర్‌గా నిలవగా సీ.లలిత 846, టీ.దేవి 828 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్ 19 మందికి 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణత చెందారు. జే.సబిహ ఎంపీసీ గ్రూప్‌లో 398 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. సెకండియర్‌లో 31 మందికిగాను 28 మంది ఉత్తీర్ణత చెందారు. బీ.శైలజ అనే విద్యార్థిని బైపీసీ గ్రూపులో 799 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ సురేష్‌బాబు తెలిపారు.

పుట్టపర్తి అర్బన్: జగరాజుపల్లి వద్ద ఉన్న మోడల్‌స్కూల్ విద్యార్థులు 77 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రమేష్ బాబు తెలిపారు. ఇంటర్ సెకండియర్‌లో 57 మందికిగాను 44 మంది ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్‌లో 59 మందికి 32 మంది పాసయ్యారు. సెకండియర్ ఎంపీసీలో గాయత్రి 941 మార్కులు, పుష్పలత 928 మార్కులు, సీఈసీలో లక్ష్మీ శరణ్య 928, శిరీష 908, బైపీసీలో ఝాన్సీ 889 మార్కులు సాధించారు. ఫస్టియర్‌లో పవిత్ర 421, జయంత్ నాయక్ 417, నందిని బాయి 387, కోమలి 326 మార్కులు సాధించారు. ఇక మంగళకర ఎడ్యుకేషన్ ట్రస్ట్ కళాశాలకు సంబంధించి ఇంటర్ సెకండిర్‌లో 87 శాతం, ఫస్టియర్‌లో 82 శాతం ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ సురేష్‌కుమార్, ట్రస్టీ ఆర్యా ప్రకాష్, ప్రిన్సిపాల్ జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. సెకండియర్‌లో విద్యశ్రీ 969 మార్కులు, హర్షవర్ధన్ 959, వెంకటేశ్వర్లు 957, పల్లవి 956, భవ్యశ్రీ 954 అత్యధిక మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్‌లో మహాలక్ష్మి 462, సాయి దీపిక 450, తాఫిక్ 448, ధనుష్ 448, కార్తీక్‌రెడ్డి 444, శశికళ 410, రక్షిత 409 మార్కులు సాధించారు.



హర్షికారెడ్డి (బైపీసీ/980)



వేమంత్ (463/470)



వికాస్ (984/1000)



సంతోష్‌కుమార్ (465/470)

కదిరి అర్బన్: కదిరి మండలం గట్ల వద్ద నున్న కాలేజ్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(గిరిజన గురుకుల బాలికల ప్రతిభా కళాశాల) కళాశాల విద్యార్థిని సునీత సెకండియర్ బైపీసీలో 976 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. కళాశాలలో మొత్తం 66 పరీక్షలు రాయగా 62 మంది ఉత్తీర్ణత(94.29 శాతం) సాధించారు. ఇక కుమ్మరవాండ్లపల్లిలోని స్పేస్ కళాశాలకు సంబంధించి ఫస్టియర్ ఎంపీసీలో సీ సంతోష్ కుమార్ 465/470 మార్కులు, పీ గణేష్, ఎస్ రాఫియా 461, ఎస్ సానియా, వేదాంత్ 459, యస్ ఫిర్దోస్ 450 సాధించారు. బైపీసీలో యం దినేష్ 431/440, కౌసర్ 421, అలీషా 414, ఆసిఫా 410, సీఈసీలోబల్కిష్, అభిషేక్ రావ్ 419 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీలో నాఫియా 978, కీర్తన 926, అఙ్రా 925, గాయిత్రీ 923, బైపీసీలో యత్వంత్‌కుమార్ 948, రుఖియా అంజూమ్ 925, సీఈసలో కిరణ్‌కుమార్ 950 మార్కులు సాధించాడు. బ్లూమూన్ జూనియర్ కళాశాలకు సంబంధించి ఫస్టియర్ సీఈసీలో నిఖితా బాయ్ 475/500, పిఎస్‌నాజియా 463, యజ్ఞాని 460 మార్కులు సాధించారు. ఎంపీసీలో మైథిలీ 440, తేజస్వినీ 434 మార్కులు సాధించారు.

అమడగూరు: ఆదర్శపాఠశాల ఇంటర్ ఫస్టియర్‌లో 46 మందికిగాను 43 మంది, సెకండియర్‌లో 34 మందికిగాను 32 మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ బైపీసీలో సాయికుమార్ నాయక్ 911 మార్కులు, ఎంపీసీలో అమృత 881, సీఈసీలో రేఖ 875 మార్కులు సాధించారు. ఇక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫస్టియర్‌లో 51 మందికి 45 మంది, సెకండియర్‌లో 24 మందికి 21 మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ సీఈసీలో ఐశ్వర్య 942, బైపీసీలో శోభన 914 మార్కులు సాధించారు. ప్రిన్సిపాళ్లు శ్రీనివాసులు, ప్రభాకర్‌తో పాటుగా భోదనా సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో ప్రతిభ చూపారని కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి శుక్రవారం తెలిపారు. బైపీసీలో పవన్‌కుమార్ 1000 మార్కులకు 954 మార్కులు, ఎంపీసీలో లక్ష్మీకుమార్ 947 మార్కులు సాధించారన్నారు. ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చూపారని కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 189 మంది విద్యార్థినుల్లో 136మంది విద్యార్థినులు పాసయ్యారని 71.95శాతం నమోదైందన్నారు. ద్వితీయ సంవత్సరంలో 117 మంది విద్యార్థినుల్లో 95మంది పాసయ్యారని 81.2శాతం నమోదైందన్నారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో అనూష(977), చంద్రిక రాణి(967), అక్షయ(963), బైపీసీలో నస్రీన్(974), మేఘవర్షిణి(964), ఆశా(961), ఎంఎల్‌టీలో షంషాద్(934), భవ్యశ్రీ(926)ఎంపీహెచ్‌డబ్ల్యులో పూజిత(957) మార్కులు సాధించారన్నారు.

చేనేత కార్మికుడి కుమారుడి ప్రతిభ..

పట్టణానికి చెందిన చేనేత కార్మికుడు నాగరాజు కుమారుడు, రాధ దంపతుల ఎస్.వేమంత్ ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో 470 మార్కులకు 463 మార్కులు సాధించాడు. ఈసందర్భంగా శ్రీసాయికృపా జూనియర్ కళాశాల కరస్పాండెంట్ క్రిష్ణతేజ, భగవంతరెడ్డి, పురుషోత్తమరెడ్డి, చంద్రశేఖర్ వేమంత్‌ను అభినందించారు. ఆటో డ్రైవర్ చంద్రశేఖర్ కుమారుడు వికాస్ ఇంటర్ సెకండిర్ ఎంపీసీలో 1000 మార్కులకు 984 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచాడని శ్రీసాయికృపా జూనియర్ కళాశాల కరస్పాండెంట్ తెలిపారు.

పుట్టపర్తి: ఇంటర్ ఫలితాల్లో గ్రామీణ విద్యార్థులు సత్తాచాటారు. బుక్కపట్నం మండలం గశికవారిపల్లికి చెందిన ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, శ్రీవాణి దంపతుల కుమార్తె హర్షికారెడ్డి బైపీసీలో 980 మార్కులు సాధించింది.

కదిరి అర్బన్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌కు సంబంధించి 261 మంది పరీక్షలు రాయగా అందులో 87 మంది, సెకండియర్‌లో 132 మందికి 85 మంది పాసయ్యారు. ఇక బాలికల జూనియర్ కళాశాల ఎంపీసీ విభాగంలో జీ స్నేహ 968, బైపీసీలో ఎస్ ఆఫ్రిన్ 954, సెకండియర్ సీఈసీ షబ్రీన్ 931, ఫస్టియర్ సీఈసీ మిషారా ఐమాన్ 462, సెకండియర్ హెచ్‌ఈసీ జీ గాయిత్రి 821 మార్కులు సాధించారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ సెకండియర్‌లో కుషలత 952, ఫస్టియర్‌లో ముస్కాన్ 474 మార్కులు సాధించింది.

తలుపుల: కేజీబీవీలో ఇంటర్ సెకండిర్‌కు సంబంధించి 19 పరీక్ష రాయగా 17 మంది పాస్ అయ్యారు. వీరిలో ఏ.తేజేశ్వరి 942 మార్కులు సాధించింది. ఫస్టియర్‌లో 22 మందికిగాను 16 మంది పాసయ్యారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్‌లో 82 మందికి గాను 24 మంది, సెకండియర్‌లో 56 మందికి గాను 33 మంది పాస్ అయినట్లు ప్రిన్సిపాల్ మహమ్మద్ తెలిపారు.

నల్లమాడ: ఆర్.రామాపురం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల కళాశాలలో సెకండియర్‌లో 22 మంది, కేజీబీవీలో 29 మంది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. గురుకుల కళాశాల సెకండియర్ సీఈసీ విద్యార్థిని 880 మార్కులు, హెచ్‌ఈసీలో మైత్రి 878 మార్కులు, కేజీబీవీలో సీఈసీ విద్యార్థిని అర్చన 957 మార్కులు సాధించారు.

వందశాతం ఉత్తీర్ణత

నల్లచెరువు: స్థానిక కేజీబీవీ ఇంటర్ విద్యార్థినులు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శిరీష తెలిపారు. పాఠశాల నుంచి మొత్తం 11 మంది పరీక్షల్లో రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారన్నారు. తనకల్లు మండలం రాచినేపల్లికి చెందిన పి.శశికళ 774 మార్కులు సాధించిందన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ, సీపీఐ నాయకులు

తనకల్లు: మారప్పగారి పల్లికి చెందిన టీడీపీ, సీపీఐ నాయకులు శుక్రవారం కదిరి అసెంబ్లీ అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి బీఎస్ మక్బూల్ అహ్మద్ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్ పాలన నచ్చి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు ఇక్బాల్, శంకర్‌రెడ్డి, తుమ్మల ఖాసీం సాబ్, పెద్దారెడ్డి సాబ్, మస్తాన్‌వలి, ఆగావలి, షేక్ మస్తాన్‌సాబ్, బాబా ఫక్రుద్దీన్, మస్తాన్‌వలి, తుమ్మల హైదర్‌వలి, మసూద్‌బాషా, ఫయాజ్, పఠాన్ రజాక్, మస్తాన్, పఠాన్ రహంతుల్లా, చంద్రకుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కదిరి అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, లీగల్‌సెల్ లోకేశ్వర్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర నేత బత్తల హరి ప్రసాద్, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు